క్లుప్తంగా

నేడు కరెంట్ కోత

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ నారాయణరావు తెలిపారు. బుధవారం కార్యాలయంలో మాట్లాడుతూ.. రాజేశ్వరపురం, చెన్నారం, సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ విద్యుత్ లైన్ల చెట్ల కొమ్మలు లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఆయిల్‌పామ్ ధర పెంపుపై హర్షం

రఘునాథపాలెం: ఆయిల్‌పామ్ సాగు చేసే రైతాంగానికి మేలు జరిగేలా ధర పెంచేందుకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఇతర దేశాల నుంచి దిగుమతి సుంకాన్ని పెంచడమే కాక టన్ను ముడి పామాయిల్ ధరను రూ.14,392 నుంచి రూ.17,043కు పెంచడంతో రైతులకు లాభం జరగనుందని వెల్లడించారు. ఈ సందర్భంగా తాతా రఘురాం, తమ్మిన్ని నాగేశ్వరరావు, కేతినేని సీతారామయ్య, ఉయ్యూరు వెంకటనారాయణ, రామిరెడ్డి తదితరులు ఓ ప్రకటన విడుదల చేశారు.

తప్పుడు ఆరోపణలు సరికాదు

తిరుమలాయపాలెం: ప్రభుత్వం కేటాయించిన ఎకరం భూమిలో మాత్రమే సేద్యం చేసుకుంటున్నానే తప్ప ఎక్కడా ఆక్రమించలేదని మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ తెలిపారు. తిరుమలాయపాలెంలో బుధవారం ఆయన మాట్లాడారు. అఖిలపక్షం నాయకులు తాను తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రయించినట్లు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. 2005–2006లో సంభాని చంద్రశేఖర్ మంత్రిగా ఉన్న దళిత పేదలు సుమారు 30 మందికి భూమి కేటాయించగా, తాను ఎకరం భూమిలో సేద్యం చేసుకుంటున్నానని తెలిపారు. ఇంతకు మించి ఎక్కువ ఉంటే స్వాధీనం చేసుకోవచ్చని చెప్పారు. రాజకీయ విభేదాలను దృష్టిలో పెట్టుకుని నాయకులు తప్పుడు ఆరోపణలను మానుకోవాలన్నారు.

ఆర్థిక సాయం

నేలకొండపల్లి: మండలంలోని కోనాయిగూడెం గ్రామానికి చెందిన గుర్రాల చంద్రహాస్–పుల్లమ్మ దంపతులకు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ప్రతినిధులు బుధవారం ఆర్థిక సాయం అందించారు. దేవరశెట్టి లక్ష్మణ్‌రావు రూ.5 వేల నగదు అందించగా.. సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో నిరుపేదలకు వస్త్రాలు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

మెడిసిన్ విద్యార్థినికి..

ఖమ్మం సహకారనగర్: మునేరు వరదలో సర్వం కోల్పోయిన మెడిసిన్ విద్యార్థిని గట్టు తేజశ్రీకి చేయూత ఫౌండేషన్ సభ్యురాలు, తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్(ఎఫ్ఆర్ఓ) గుర్రం ఉమ బుధవారం రూ.5వేల విలువైన పుస్తకాలను అందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రాజేశ్వరరావు తన భార్య స్వర్ణలత జ్ఞాపకార్థం బుధవారం చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని 30 మంది కార్మికులకు చీరలు అందించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

వరద బాధితులకు దుస్తులు..

ఖమ్మంరూరల్: మండలంలోని కరుణగిరి, సాయినగర్, వికలాంగులకాలనీలలోని వరద బాధితులకు లెఫ్ట్ కెనాల్ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం 200 కిట్ల దుస్తులను పంపిణీ చేశారు.

కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేటలో కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి. సత్యనారాయణ మాట్లాడుతూ.. దళిత సమస్యలపై కేవీపీఎస్ నిరంతరం పోరాటాలు చేస్తోందన్నారు. కేవీపీఎస్ నాయకులు దినేష్, మునగాల నాగయ్య,చింత శ్రీను, నూకల బాలరాజు, ఏ. రామనాథం, మధు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్/ఖమ్మంఅర్బన్: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు సంతోష్, ప్రశాంత్, తేజస్విని ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. బుధవారం ప్రతిభ కనబర్చిన శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ, నాగప్రవీణ, ఏడుకొండలు, జోనల్ పీఈటీలు నాగరాజు, శివకృష్ణ, నవ్య, పావన్, రాము , రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్‌మైండ్స్ పాఠశాల విద్యార్థులు జె.మహేంద్ర, హెచ్.భార్గవ్, వి.లాస్య ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.అశోక్‌రెడ్డి తెలిపారు. వీరిని డీఈఓ సోమశేఖర్‌శర్మ, ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌లతో కలిసి కరస్పాండెంట్ అభినందించారు.

తీరొక్క పూల జాతర..



పూలను పేర్చి బతుకమ్మను తీసుకొస్తున్న యువతి

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు బుధవారం మొదలయ్యాయి. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను అలంకరించాక సమీప దేవాలయాలు, కూడళ్లకు చేరుకుని ఆడిపాడారు. బతుకమ్మ వేడుకలతో వీధులన్నీ కళకళలాడాయి. అనంతరం బతుకమ్మలను ఊరేగింపు తీసుకెళ్లి సమీప ప్రాంతాల్లోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంగాంధీచౌక్: విజయనగర్ కాలనీ శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మలకు పూజలు చేస్తున్న మహిళలు



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో గౌరమ్మ, బతుకమ్మకు పూజలు చేస్తున్న మేయర్ నీరజ



ఖమ్మంలో తోపుడు బండిపై బతుకమ్మలు తీసుకొస్తున్న దృశ్యం



ఖమ్మంగాంధీచౌక్: త్రీటౌన్ గుట్టలబజార్‌లో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



ఖమ్మం సహకారనగర్: హార్వెస్ట్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



ఖమ్మం నగరంలోని బ్రాహ్మణ బజార్‌లో బతుకమ్మ వేడుకలు



ఖమ్మంలోని బుర్హాన్‌పురంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఖమ్మంఅర్బన్: 14వ డివిజన్ మధురానగర్ సాయి మందిరం ఆవరణలో..



బుర్హాన్‌పురం ఆంజనేయస్వామి దేవాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఖమ్మంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో బతుకమ్మ సంబరాలు



బతుకమ్మలతో 51వ డివిజన్ మహిళలు



ఖమ్మంగాంధీచౌక్: శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ వేడుకలు

ఆదిపరాశక్తికి ఆరాధన..

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

గాంధీచౌక్: శక్తులన్నీ తన అధీనంలో ఉంచుకున్న ఆదిపరాశక్తి అనుగ్రహం కోరుతూ, దసరా(విజయ దశమి) వేడుకకు నాంది పలుకుతూ శరన్నవరాత్రోత్సవాలు జరుపుకునేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. నేడు (గురువారం) నుంచి ప్రారంభమై 12వ తేదీన విజయ దశమితో ముగియనుండగా.. ఆలయాలు, మండపాలను ముస్తాబుచేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు చేయనున్న నేపథ్యాన ఒక్కో రోజు ఒక్కో అలంకరణలో అమ్మవారిని అలంకరించి, ఆ అమ్మవారికి ఇష్టమైన పూలు, నైవేద్యంతో పూజించనున్నారు. అమ్మవారు శ్రీ వజ్రకవచ, శ్రీ త్రిపుర సుందరీదేవి, శ్రీ వారాహిదేవి, శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీ అర్ధనారీశ్వరీ దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ సరస్వతి దేవి, శ్రీ నవ దుర్గా, శ్రీ మైసాసుర మర్దినిదేవి రూపాల్లో భక్తులకు తొమ్మిది రోజుల పాటు తొమ్మిది రూపాల్లో దర్శనమివ్వనున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో నవరాత్రులను నిర్వహించేందుకు ఆయా మండపాలు, ఆలయాల్లో అమ్మవారి విగ్రహాలను కొలువుదీర్చారు.



విద్యుత్ అలంకరణతో ముస్తాబైన ఖమ్మంలోని జమ్మిబండ

దసరాకు ఊరు వెళ్తున్నారా.. ఇల్లు భద్రం!

రఘునాథపాలెం/నేలకొండపల్లి: విద్యాసంస్థలకు దసరా సెలవులు ఇవ్వడంతో పలువురు కుటుంబాలకు సహా స్వస్థలాలకు లేదంటే యాత్రలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అయితే, తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడే ముఠాలు రంగంలోకి దిగనున్నందున అప్రమత్తంగా వ్యవహరించాలని రఘునాథపాలెం సీఐ ఉస్మాన్‌షరీఫ్, నేలకొండపల్లి ఎస్సై సంతోష్ వేర్వేరు ప్రకటనల్లో ప్రజలకు సూచించారు. ఇళ్లలో తప్పక సీసీ కెమెరాలు అమర్చుకుని వాటి పుటేజీని ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. అంతే కాక ఇళ్లను పరిశీలించేలా, కొత్తవారి కదలికలపై సమాచారం ఇచ్చేలా ఇరుగుపొరుగుకు చెప్పాలని సూచించారు. అలాగే, విలువైన ఆభరణాలు, సామగ్రి, నగదును ఇళ్లో పెట్టకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమమని తెలిపారు. అంతేకాక గ్యాస్ లీకేజీలు, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు లేకుండా జాగ్రత్త వహిస్తే ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారముండదని వెల్లడించారు. ఈమేరకు కాలనీలు, గ్రామాల్లో అనుమానాస్పద, కొత్త వ్యక్తులు కనిపిస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని సూచించారు.

బదిలీలపై సీఎండీకి వినతి

ఖమ్మంవ్యవసాయం: టీజీఎన్పీడీసీఎల్ పరిధిలో బదిలీలపై యూఈఈయూ(సీఐటీయూ అనుబంధం) ప్రతినిధులు బుధవారం వరంగల్‌లోని కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి వినతిపత్రం అందించారు. బదిలీలకు మూడేళ్ల కాల పరిమితి విధించాలని, 40 శాతం మాత్రమే బదిలీలు నిర్వహించాలని, ఉద్యోగోన్నతి పొందిన ఏఎల్ఎంలను సొంత ప్రాంతాలకు బదిలీ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలవాల స్వామి, కంపెనీ యూనియన్ అధ్యక్షులు జింజనేయులు, కార్యదర్శి ఎం.ప్రసాద్, సుధాకర్, వెంకటేశ్వరరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, ఎన్పీడీసీఎల్ పరిధిలో బదిలీల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(1104) జిల్లా కమిటీ కోరింది. బుధవారం ఖమ్మంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో యూనియన్ కంపెనీ కార్యదర్శి తక్కెల్లపల్లి శేషగిరిరావు మాట్లాడగా.. సంఘ ప్రాంతీయ అదనపు కార్యదర్శి సురేష్, సంఘ ప్రతినిధులు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, శ్రీధర్, కిరాటాచారి, యాకూబ్ రెడ్డి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

టీజేఎస్ బలోపేతానికి కృషి చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: టీజేఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ వి.బాబు కోరారు. బుధవారం ఖమ్మంలో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో తెలంగాణ జనసమితి అధిక సభ్యత్వ నమోదు చేసి పార్టీ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిపల్లి రవి, సత్యనారాయణ, కిషోర్‌రెడ్డి, నరసింహారావు, మోహన్, నాగేశ్వరరావు, నాగేంద్రరావు, సన్నీ, భద్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

దాడి ఘటనపై ఫిర్యాదు

రఘునాథపాలెం: మండలంలోని మల్లేపల్లిలో తనపై దాడి చేశారని మార్కం రాములమ్మ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దసరా సందర్భంగా తమ పెద్దలకు పూజలు చేసేందుకు తన సోదరుడైన తిరుపతిరావు ఇంటికి వెళ్తే పక్కనే ఉన్న తమ సమీప బంధువులు యాదగిరి వారి కుటుంబ సభ్యులతో పాటు మరొకరు మొత్తం ఆరుగురు దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు.

కూలీల బదిలీ ఆదేశాలు ఉపసంహరించుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఎఫ్‌సీఐ గోదాం కూలీల బదిలీ ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలోని ఎఫ్‌సీఐ గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీ ఆదేశాలు వెనక్కు తీసుకోకపోతే ఈ నెల 4న గోడౌన్ వద్ద ధర్నా చేపడతామన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలకు దాణా వితరణ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని గొల్లగూడెంలో ఉన్న ఓం శ్రీ కృష్ణ గోశాలకు శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యాన మహాలయ అమావాస్య సందర్భంగా బుధవారం రూ. 64 వేల విలువ చేసే దాణాను వితరణ చేశారు. గో ప్రేమికులు, దాల్ మిల్ యజమానులు, పలువురు ప్రముఖులు, స్తంభాద్రి సేవా సమితి సభ్యుల సహకారంతో ఈ వితరణ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, ప్రతినిధులు పెనుగొండ శ్రీనివాసరావు, సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, సోమవరపు సుదీర్, బజ్జూరి రమణా రెడ్డి, వంగవీటి నవీన్, సుంకర యల్లారావు, సుబ్బారావు, గోశాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం 43వ డివిజన్‌లో జరిగిన శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా.. పేదలకు గృహ నిర్మాణ పథకం, పెన్షన్ల పెంపు ఊసే లేదన్నారు. హామీల అమలు కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బుర్రి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో శాఖ కార్యదర్శులుగా ఆర్.కృష్ణవేణి, ఎం.సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, మోహన్ రావు, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ బుర్రి శోభారాణి, నర్రా రమేష్, వెంకటేశ్వర్లు, సీహెచ్.వీరభద్రంరెడ్డి పాల్గొన్నారు.

బీజేపీని ఆదరించండి..



వ్యాపారులతో సన్నె ఉదయ్‌ప్రతాప్, నాయకులు

ఖమ్మంమామిళ్లగూడెం: కేంద్రంలోని బీజేపీని ఆదరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్‌ప్రతాప్ కోరారు. బుధవారం వ్యాపార వర్గాలను కలిసిన ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశం ప్రగతిపథంలో దూసుకుపోతోందని తెలిపారు. అనంతరం వ్యాపారులకు సభ్యత్వం ఇచ్చారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ సత్యనారాయణయాదవ్ సైతం పలు డివిజన్లలో సభ్యత్వం అందించారు. వీరెల్లి రాజేశ్‌గుప్త, సాత్విక్, తెల్లాకుల సంజయ్, రామకృష్ణ దలీప్, జ్వాలా నర్సింహారావు, వెంకట్, రుద్రగాని మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం లీగల్: 'ఐలు'ఖమ్మం పట్టణ నూతన కమిటీని బుధవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులుగా పబ్బతి రామబ్రహ్మం, పాగోలు కిషోర్‌బాబు ఎన్నిక కాగా కార్యవర్గ సభ్యులుగా గద్దల దిలీప్, బిల్లా శ్రీనివాసరావు, వై.జ్ఞానేష్, పి.శ్రీలక్ష్మి, దుర్గ, శివ, చార్లెస్ వినయ్, షరీఫ్, రవిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, మాట్లాడుతూ న్యాయవాద సంక్షేమమే ధ్యేయంగా కమిటీ పనిచేయాలన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నవీన్‌చైతన్య, వెంకట్‌తో పాటు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పాపయ్య, జి.నాగేశ్వరరావు, రామలక్ష్మి పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ కమిటీ..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని టీపీటీఎఫ్ సంఘం కార్యాలయంలో బుధవారం అర్బన్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఖమ్మం అర్బన్ మండలాధ్యక్షుడిగా కె.నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, ఉపాధ్యక్షులుగా హైమా వెంకటేశ్వరరావు, బ్రహ్మం, సహాయ కార్యదర్శిలుగా పుల్లయ్య, హరిత, సునీత, రవి జిల్లా కౌన్సిలర్‌గా లక్ష్మీనారాయణ, హనుమంతరావు, శారద, గురవమ్మ, పాండయ్య, మాధవరావు, సుజాత, అరుణ, రామారావు, సత్యనారాయణ, బ్రహ్మానందరెడ్డి, శ్యాంసుందర్‌లను ఎన్నుకున్నారు. టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్, నాయకులు వి.మనోహర్‌రాజు, కె.వెంకటేశ్వరరావు, ఉమాదేవి, సంధ్యారాణి, ఎం.నాగిరెడ్డి, వెంగళరావు పాల్గొన్నారు.

అల్లా కృపతోనే ఉమ్రా యాత్ర

ఖమ్మం మామిళ్లగూడెం: అల్లా కృపతోనే ఉమ్రా యాత్ర సాధ్యమని మక్కా, మదీనా సందర్శన బృంద నిర్వాహకులు మౌలానా ముఫ్తీ ఫారుఖ్ మదని, ఇషాతుల్ ఉలూం అక్కల్ కువ అన్నారు. ఈనెల 18న తవ్వాఫ్ ట్రావెల్స్ హజ్ ఉమ్రా సర్వీసెస్ నిర్వాహకులు హఫీజ్‌జవ్వాద్ అహ్మద్ ఆధ్వర్యాన ఖమ్మం నుంచి బయలు దేరిన యాత్ర బృందం బుధవారం తిరుగు ప్రయాణమైన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఒలమాలు, ఉఫ్ఫాజులు పాల్గొన్నారు.

మహాత్ముల యాదిలో..

జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను బుధవారం పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు అందించి సత్కరించారు. అలాగే పలు విద్యాలయాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: సుబ్లేడులో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంవన్‌టౌన్: మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తుంబూరు దయాకర్‌రెడ్డి నివాళి



కామేపల్లి: గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: గాంధీచౌక్‌లో నివాళులర్పిస్తున్న ఎస్‌బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ఖమ్మంమయూరిసెంటర్: 51వ డివిజన్‌లో రోడ్లు శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ రమా వీరభద్రం



ఖమ్మంరూరల్: వెంకటగిరిక్రాస్‌రోడ్ గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన కార్మికులకు సర్టిఫికెట్లు అందిస్తున్న నాయకులు

గాంధీకి వినతి



గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పిస్తూ..

ఖమ్మంమయూరిసెంటర్: కొత్త పెన్షన్లు ఇచ్చి దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం నగరంలోని 25వ డివిజన్‌వాసులు గాంధీపార్క్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి వినతులు అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త పెన్షన్లు రాక తమకు అన్యాయం జరిగిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త పెన్షన్లు పెంచి ఇస్తామని చెప్పి నేటికి ఎలాంటి ప్రకటనలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కొత్త పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రదీప్‌కుమార్, ఎండీ అన్వర్, శ్రీను, తంగిశెట్టి అనసూయమ్మ, విజయలక్ష్మి, ముళ్లపాటి నాగమణి, బోనగిరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ఖమ్మం సహకారనగర్: నగరంలోని న్యూఇరా పాఠశాలలో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం తెలుగుబాట (ఉపాధ్యాయుల కరదీపక)ను న్యూ ఇరా చైర్మన్ ఐవీ రమణారావు, డైరెక్టర్ భూమేశ్వరరావులు ఆవిష్కరించారు. పుస్తక సంపాదకులుగా గోపాలకృష్ణ వ్యవహరించగా.. విద్యార్థులకు మెరుగైన రీతిలో తెలుగుభాషను బోధించేందుకు ఈ పుస్తకం దోహదపడుతుందని ఐవీ రమణారావు, భూమేశ్వరరావులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.